## సీతారామపురం బైపాస్ ఎప్పటికి పూర్తవుతుంది?



**నెల్లూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారి - 167బి పై సీతారామపురం బైపాస్ ఎప్పటికి పూర్తవుతుందో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. లోక్‌సభలో గురువారం ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. బైపాస్ విస్తరణను ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారా అని ఆరా తీశారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు 70 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయన్ని వాస్తవమేనా అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌హెచ్ 167బి ఆధునికీకరణ, పునరావాసంలో భాగంగా సీతారామపురానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయబడిందన్నారు. ఆగస్టు 2024 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఫిబ్రవరి, 2023లో ప్రాజెక్టు ప్రారంభమైందన్నారు. 20.12.2024న సీతారామపురం బైపాస్‌లో కాంక్రీట్ పనులు పూర్తి అయ్యాయన్నారు. 15.03.2025న రహదారిపై గ్రామాల పేర్ల బోర్డుల ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. కడప నెల్లూరు సరిహద్దును ఎన్‌హెచ్ 167బి యొక్క సిఎస్ పురం నుండి కలిపే ఈ మొత్తం ప్రాజెక్ట్ లో ఫిజికల్ వర్క్ ప్రస్తుతం దాదాపు 93 పూర్తయినట్లు చెప్పారు. ప్రాజెక్ట్ 31.05.2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి పరామర్శ



**నెల్లూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తండ్రి, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ దేబేంద్ర ప్రధాన్ గారు ఇటీవల కన్నుమూశారు. ఈ నేపథ్యంలో ఒడిశా రాష్ట్రం తల్చేరులోని కేంద్రమంత్రి ఇంటికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఈ సందర్భంగా ఆయన్ను పరామర్శించారు. దేబేంద్ర ప్రధాన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎంపీ వేమిరెడ్డితో ఎంపీలు సీఎం రమేష్, పురందేశ్వరిలు తదితరులు ఉన్నారు.

## అకౌంట్స్ సెక్షన్ అధికారులను అభినందించిన మేయర్

◘ మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 27 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రణాళికాబద్ధమైన బడ్జెట్ ను రూపొందించిన వారికీ, సర్వసభ్య సమావేశంలో విజయవంతంగా ప్రవేశపెట్టడంలో తోడ్పడిన వారందరికీ ప్రత్యేక అభినందనలను తెలియజేస్తున్నట్లు మేయర్ స్రవంతి జయవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బడ్జెట్ సమావేశాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సర్వ సభ్యులు అందరితో పాటు, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, అకౌంట్స్ విభాగం వారి పాత్ర ప్రశంసనీయమని, వారందరికీ ,ఇతర విభాగాధికారులకు మేయర్ ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. సర్వ సభ్యుల ఆమోదంతో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ద్వారా నగర వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నగరపాలక సంస్థను అభివృద్ధి పథంలోకి నడిపించేలా కృషి చేస్తామని మేయర్ ఆకాంక్షించారు.

## డివిజన్ల పర్యటనలో కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 27 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 53వ డివిజన్ పెట్రోల్ బంక్ డౌన్ గాంధీ గిరిజన కాలనీ, వారధి సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక 53వ డివిజన్లోని పెట్రోల్ బంకు డౌన్ వద్ద నివసిస్తున్న వారికి టిడ్కో గృహాలలో ఇళ్లను అందజేయాలని సూచించారు. గతంలో ఇళ్లు మంజూరు అయ్యి నిర్మాణ పనులు పూర్తికాని గృహాలను వెంటనే పూర్తి చేయించి స్థానికులను అక్కడికి తరలించాలని, వారందరికి అక్కడే పెన్షన్లు, రేషన్, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను, ఉచిత సేవలను అందించేలా మ్యాపింగ్ చేయాలని సచివాలయ కార్యదర్శులకు చెప్పారు.. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 140 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 240 యూనిట్లు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి అందిస్తున్న ఉచిత సోలార్ పథకాలు పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక సచివాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అన్ని డివిజన్లలోని డ్రైను కాలువలలో ఆయిల్ బాల్స్ స్ప్రే, ఫాగింగు విధిగా నిర్వహించాలని శానిటేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గాంధీనగర్ గిరిజన కాలనీలో నివసిస్తున్న వారికి ఆధార్ నమోదు, చిన్నపిల్లలకు హెల్త్ చెకప్, వాక్సినేషన్, అంగన్వాడీల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, చదువుల గురించి సంబంధిత మెప్మా వారికి తగు సూచనలు ఇచ్చారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి అయిన దగ్గర వెంటనే అన్ని గృహాలను అనుసంధానం చేస్తూ కనెక్షన్లు ఇవ్వాలని పబ్లిక్ హెల్త్ డి.ఈ కి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ సుజాత, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్మోహనరావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, డి.ఈ. రఘురాం, ఎలక్ట్రికల్ ఏఈ రమణారెడ్డి, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రకాష్, ఎ.డి హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## దీపం గ్యాస్ సబ్సిడీ అకౌంట్‌లో జమ అయిందా.. లేదా...!

◘ ఆన్లైన్ పోర్టల్ లో చెక్ చేసుకోండి ◘ జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం2 పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. గతేడాది నవంబరు ఒకటి నుంచి దీపం 2 పథకం అమలు చేస్తుండగా పేద మహిళా కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ నగదును లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుంది. దీపం 2 స్కీం కింద లబ్ధిదారులు సబ్సిడీ అమోంట్ తమ ఖాతాలో జమ అయిందా లేదా అని ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ఈ పోర్టల్ ఓపెన్ చేసి లబ్ధిదారుడి 17 అంకెల ఎల్పిజి గ్యాస్ కన్స్యూమర్ ఐడి లేదా రేషన్ కార్డు నెంబర్ను ఎంటర్ చేస్తే, ఎల్పిజి ఎజెన్సీలో రిజిస్ట్రేషన్ అయిన ఫోన్ నెంబర్‌కు ఓటిపి వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి దీపం 2 స్కీం సబ్సిడీ స్టేటస్ తెలుసుకోవచ్చు. వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు.

## రవిచంద్రని సన్మానించిన ఎమ్మెల్యే



**నెల్లూరు, మార్చి27, ప్రభాతవార్త-వైద్యం** శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీడీపీ మాజీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రను గురువారం విజయవాడ మంగళగిరిలోని వారి కార్యాలయంలో శాలువా కత్తి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి ఏపీఐఏసీ చైర్మన్ మంతెన రామరాజు, పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావులు సన్మానించారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కండలేరులో49.238 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), మార్చి 27, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయం 6 గంటలకు 49.238 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1430 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

## ప్రశాంతమ్మ రాకతో నెరవేరిన 13 ఏళ్ల కల

### ❖ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు





File Photo

**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** కోవూరు సహకార పంఛధార కర్మాగార కార్మికుల బకాయిలపై కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. గత ఎన్నికల సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అప్పట్లో చంద్రబాబు సమక్షంలో హామీ కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు రావాల్సిన బకాయిలపై ప్రత్యేకంగా చర్చించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో 26 కోట్ల బకాయిలు చెల్లిస్తామని ఆదేశాలు కూడా ఇచ్చారు. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న షుగర్ ఫ్యాక్టరీ భూములు 124 ఎకరాలను ఏపీఐఐసీకి అప్పగిస్తే తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందే అవకాశం కూడా ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారు. గతంలో ఎన్నో సార్లు జాతీయ అవార్డులు పొందిన ఈ ఫ్యాక్టరీ 2013 వరకు సక్రమంగా పనిచేసింది. అనంతరం కమిటీలు లేక కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఫ్యాక్టరీ మూత పడింది. దీంతో వందలాది మంది కార్మికుల జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లకు పైగా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులకు బకాయిలు రాకపోవడంతో వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. అప్పటి నుంచి కార్మికులు బకాయిల కోసం పోరాటం చేస్తూ ఉన్నారు. ఈ మేరకు ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బకాయిల విషయమై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం జరిగిన కలెక్టర్ సమావేశంలో జిల్ల కలెక్టర్ ఆనంద్ కోవూరు షుగర్ ఫ్యాక్టరీ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో దాదాపు 466 మంది కార్మికుల కుటుంబాలకు మేలు జరిగే పరిస్థితి ఏర్పడింది. దీంతో నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు, కార్మికుల నుంచి హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భగంఆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కార్మికుల తరవున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తల్లీ బిడ్డలు పట్ల మమకారం, వాత్సల్యం చూపించాలి

### రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ సూర్య కుమారి



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త** గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలసి ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్య కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మహిళలు, బాలింతలు, శిశువులకు అమలు చేస్తున్న పలు పథకాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణలో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. అదేవిధంగా వర్షపు నీటి సంరక్షణ కు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన సుపోషిత్ పంచాయతీలలో నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు కల్పిస్తే ఆయా పంచాయతీలకు గుర్తింపుతో పాటు లక్ష రూపాయల పారితోషకం వస్తుందన్నారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డ ఉండాల్సిన ఎత్తు బరువులకు తగ్గకుండా చూడాల్సిన బాధ్యత శాఖలోని వివిధ స్థాయి ఉద్యోగులపై ఉందన్నారు. గర్భస్థ మహిళలకు నిర్దేశించిన పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. అదేవిధంగా టీనేజ్ ప్రెగ్నెన్సీలను అరికట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మైనారిటీ తీరని యువతీ యువకులను గుర్తించాలని, అలాగే పాఠశాల డ్రాప్ ఔట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆవిధంగా గుర్తించిన యువతను కనీసం పదవ తరగతి పూర్తిచేసేలా అవగాహన కలిగించాలని, తదుపరి అనేక రకాల వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే వారి జీవితాలు బాగుపడతాయన్నారు. వారికి ఆరోగ్యం గురించి, డిజిటల్ అక్షరాస్యత గురించి, బ్యాంకింగ్ నైపుణ్యం గురించి వివరించి ప్రోత్సహించాలన్నారు. బాలసదనాలలో ఉండే బాలికలు కనీసం డిగ్రీ చదివే విధంగా, స్కిల్ డెవలప్మెంట్, వొకేషనల్ కోర్సులు లలో శిక్షణ ఇచ్చి వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకోసం గ్రామ సర్పంచి, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అందరూ గుర్తుంచుకునే విధంగా ప్రతి నెలా ఓ ప్రత్యేకమైన తేదీన అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో గుర్తించిన టీనేజీ ప్రెగ్నెన్సీ వెనుక ఉన్న కారణాలను కనుగునేందుకు ఆడిట్ నిర్వహించాలన్నారు. చిల్డ్రన్స్ హోమ్ ల గురించి విచారిస్తూ అక్కడ ఉన్న పిల్లల్ని చక్కగా చదువుకునే విధంగా ప్రోత్సహించాలని, కుటుంబ వ్యవస్థ, సమాజ విలువలు గురించి అవగాహన కలిగించాలన్నారు. డొమెస్టిక్ వయోలెన్స్ చట్టం పటిష్టంగా అమలు చేయాలన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులుగా మనం తీసుకునే కొద్దిపాటి చర్యలు వారి భావి జీవితాన్ని నిర్దేశిస్తాయన్నారు. యువత పెడదోవ పట్టకుండా చిన్న వయసులోనే క్రమ పద్ధతిలో ఉంచగలిగే అద్భుత అవకాశం ఉన్న శాఖ తమదన్నారు.

**ఆత్మ సంతృప్తితో పనిచేయండి : కలెక్టర్ ఆనంద్**

జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు అందరూ ఆత్మ సంతృప్తితో ఉద్యోగం చేయాలని సూచించారు. చిన్నారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, ప్రతి రూపాయి కూడా చిన్నారుల మెరుగైన ఆరోగ్యం, ఉజ్వల భవిత కోసం ఉపయోగించాలని కోరారు. ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు, బరువు కచ్చితంగా నమోదు చేయాలని, హెచ్చుతగ్గులు ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. బాల సంజీవిని కిట్లు, అంగన్వాడి సరుకులు, బాలామృతం పోషకాహారాన్ని చిన్నారులు, గర్భిణులు కూడా క్రమం తప్పకుండా తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అంగన్వాడీల నుంచి బయటకు వచ్చే చిన్నారులందరూ విజ్ఞానవంతు లుగా, ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అంగన్వాడీ కార్యకర్తలు అంకితభావంతో విధులు నిర్వహించాల ని పిలుపునిచ్చారు. చిన్నారులకు కనీస విద్య, అవగాహన, మంచి అలవాట్లు నేర్పించాలని సూచించారు.

**ఉదయగిరి కళాకారుల చెక్క ఆట వస్తువులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ** ఉదయగిరి కళాకారుల చేత జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా తయారు చేయించిన చెక్క ఆట వస్తువులను ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారికి చూపించారు. చిన్నారులకు విజ్ఞానం, వినోదం కలిగేలా చెక్కతో వివిధ రకాల బొమ్మలు, అక్షరమాల ఆకృతులను చాలా అందంగా ఉదయగిరి కళాకారులు చెక్కను వినియోగించి తయారుచేశారని, రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్ ఆమెను కోరారు. వీటిని పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి చాలా బాగున్నాయని కళాకారులను అభినందించారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆమె చెప్పారు. అనంతరం బాలల న్యాయ చట్టం (జువైనల్ యాక్ట్) వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ పూజ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి జయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నిర్మలాదేవి, డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డివోలు అనూష, పావని, వంశీకృష్ణ, డి.ఎస్.పి సింధు ప్రియ, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ ఈలు వెంకటరమణ, అశోక్, డి సి పి ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయండి

◘ రెవిన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి
◘ రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ ఉదయ భాస్కరరావు



**నెల్లూరు, కలెక్టరేట్ మార్చి 27, ప్రభాతవార్త** భూముల రీసర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నెల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు, సర్వేయర్లతో డిఆర్వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ నెల్లూరు డివిజన్లో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే కోసం 11 గ్రామాల్లో భూముల రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు తాసిల్దారులు, సర్వేయర్లు చర్యలు చేపట్టాలన్నారు. రీ సర్వేలోని అన్ని దశలను నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎంపిక చేసిన ఎఫ్ క్లెన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు పెండింగ్ ఉండకూడదన్నారు. రీసర్వే గ్రామాల్లో విలేజ్ బౌండరీ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ విస్తీర్ణం, జాయింట్ ఎల్పిఎం సబ్ డివిజన్ మొద్కలెన రెవెన్యూ అంశాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్లు వంటి జాతీయ ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నెల్లూరు ఆర్డీవో అనూష, జిల్లా భూసర్వే రికార్డుల ఎడి వై.నాగశేఖర్, తహాశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇఫ్తార్ విందులో అబ్దుల్ అజీజ్



**నెల్లూరు ,మార్చి27, ప్రభాతవార్త-వైద్యం** విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ చంద్రబాబుకు పవిత్ర తెలుగు దివ్య ఖురాన్‌ను అందించారు. ఆయనతో కలిసి ఉపవాస విరమణ దీక్షలో పాల్గొన్న అనంతరం అందరితో కలిసి నమాజ్ చదివారు. తదనంతరం ముస్లిం సోదరులతో కలిసి సహంక్తి భోజనం చేశారు.

## మురుగునీటి కాలువ దుర్వాసనతో ప్రజలు అవస్థలు



**వింజమూరు,మార్చి27, ప్రభాతవార్త** వింజమూరు మేజర్ పంచాయతీ అయినా బంగ్లా సెంటర్ నందు ఇటీవల హైవే రోడ్డు వారు నిర్మాణం చేపట్టిన మురుగు కాలువలో మురుగు పోయే అవకాశం ప్రస్తుతం లేకపోవడంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుంది. ప్రజలు దుకాణదారులు ముక్కులు మూసుకుని ఉండాల్సిన పరిస్థితి. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎంతో అసౌకర్యంతో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. వ్యాపారస్తులకు వ్యాపార కూడలి కావడంతో అటుగా వెళ్లాల్సిన పరిస్థితి ప్రజలకు ఏర్పడుతుంది. కాలువ నిర్మాణం పనులు ఆలస్యం అవుతున్నప్పటికి ఈ పరిస్థితి నెలకొందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. త్వరితగతిన మిగిలిన కాలువ నిర్మాణం చేపడితే మురుగు నీరు పోయే అవకాశం ఉందని లేకపోతే ఈ ప్రాంతంలో కనీసం బస్సు కోసం వేచి ఉండే పరిస్థితి లేదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో దుర్వాసన లేకుండా చేయాలని కోరుతున్నారు.

## వ్యవసాయ శాఖ సలహాలు పాటించాలి



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** ఎడగారులో వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పెసలు సాగు చేసే రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసలు పైరు లేత దశలో ఉన్న సమయంలో చిత్త పురుగు ఆశించి ఆకులు చిల్లులు పడుతున్నట్లు అయితే క్లోరిఫైరిపాస్ 2.5 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పైరు పూత దశలో ఉన్న సమయంలో పల్లాకు తెగులు సోకితే దీని నివారణకు ట్రైజోఫాస్ 2 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పొలంలో పల్లాకు తెగులు సోకి పసుపు రంగులోకి మారిన మొక్కలను వెంటనే తీసివేసి తగలబెట్టాలన్నారు. లేకుంటే ఈ తెగులు పొలమంతా పాకి పసుపుగా మారిపోయి దిగుబడి రాదన్నారు. పొలంలో పగాకు లద్దె పురుగులు ఉన్నట్లయితే బెల్లం, తవుడు తోటి తయారు చేసి మిశ్రమాన్ని సాయంత్రం వేళల్లో ముద్దలుగా తయారు చేసి చల్లాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ పెసలు విత్తనాలను 50 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు చాద్విక, గ్రామ రైతు లక్ష్మీనరసారెడ్డి, రైతులు ఉన్నారు.

## ఉప సర్పంచ్ విజయం ఇనమడుగు గ్రామ ప్రజలకు అంకితం



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన తెలుగుదేశం పార్టీ మద్దతు దారుడు చేజర్ల మోహన్‌ను గురువారం మండల పార్టీ నాయకులు కలిసి శాలువాతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఉప సర్పంచ్ విజయం ఇనమ దుగు గ్రామ ప్రజలకు అంకితమన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేపడుతున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల వారు స్వచ్ఛందంగా తమకు మద్దతు పలుకుతున్నారని, ఇది రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాంది అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడమే కాకుండా స్వచ్ఛందంగా వీపీఆర్ ట్రస్టు ద్వారా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవలను ప్రజలు మెచ్చుకుని నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ప్రతిపక్ష వైసీపీ ఈ ఎన్నికల్లో గెలవాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ విజయం ఖాయమైందన్నారు. ఇందుకు సహకరించిన వార్డు సభ్యులకు టీడీపీ నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌కుమార్ రెడ్డి, టీడీపీ నాయకులు చైతన్య, కొల్లారెడ్డి వెంకురెడ్డి, కేవీ శేషయ్య, కె. గోపాల్, దయాకర్ , టవి కుమార్, పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు.

## శ్రీ ప్రజ్ఞానంద సరస్వతికి ఘన స్వాగతం



**కోవూరు, మార్చి 27 ప్రభాత వార్త :** అఖిల భారత శ్రీ వాసవి పెనుకొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాల స్వామి) ఈ నెల 10వ తేది నుంచి తెనాలి నుంచి తిరుమలకు పాద యాత్ర ప్రారంభించారు. ఈ మేరకు గురువారం ఆయన కోవూరులో ప్రవేశించగా.. జాతీయ రహదారిలో సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి , కోవూరు ఆర్యవైశ్య సంఘం నేతలు వెంకటేశ్వర్లు , వెంకటసుబ్బయ్య, సింగంశెట్టి రమేష్, మెంటా రమేష్, తదితరులు వెళ్లి ఆయనకు పాద పూజ చేసి స్వాగతించారు. అనంతరం ఆయన పాదయాత్రగా తిరుమలకు బయలుదేరారు.

## సదరంను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** ఏప్రిల్ నెల నుంచి సదరం సేవలకు స్లాట్ బుకింగ్ ప్రారంభం అవుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా సదరం స్లాట్ బుకింగ్‌ను ప్రభుత్వం ఆపివేసిందని, ప్రస్తుతం ఏప్రిల్ 1వ తేది నుంచి స్లాట్ బుకింగ్‌కు ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు ఉపయోగిం చుకో వాలన్నారు.

## కార్డుదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలి



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఉన్న రేషన్ కార్డుదారులంతా ఈ నెలాఖరు లోగా తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి మొత్తం 61674 యూనిట్లు కార్డులో ఉన్నాయని, ఇప్పటివకు 55601 యూనిట్లకు ఈకేవైసీ పూర్తి కావడం జరిగిందన్నారు. మిగిలిన 6073 యూనిట్లకు ఈ నెలాఖరులోపు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ కోసం డీలర్ల దగ్గర ఉన్న ఈ పాస్ మిషన్‌లో గానీ, వీఆర్‌వో లాగిన్‌లో గానీ ఈకేవైసీ చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మండల వైసీపీ అనుబంధ అధ్యక్షుల కమిటీ విడుదల



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో కోవూరు మండల వైసీపీ మండల అనుబంధ విభాగ అధ్యక్షుల కమిటీని విడుదల చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులుగా ఎం. చిరంజీవి, మహిళా విభాగం అధ్యక్షులుగా టి. జ్యోతి , రైతు విభాగం అధ్యక్షులుగా కె. శ్రీధర్‌రెడ్డి, బీసీ సెల్ విభాగం అధ్యక్షులుగా కె. మల్లికార్జున, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అంజన్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కె. ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్. దౌలత్, మండల వైసీపీ సేవాదళ్ అధ్యక్షులుగా జి. మల్లికార్జున, చేనేత విభాగం అధ్యక్షులుగా కె. మురళి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా టి. మోహన్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా బి. మహేష్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా డి. శ్రీధర్, వణిజ్య విభాగం అధ్యక్షులుగా కె. సుభాష్, ప్రచార విభాగం అధ్యక్షులుగా డి. సుబ్బరామిరెడ్డి, అధికార ప్రతినిధిగా వై. మీరారెడ్డిలను ఎంపిక చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## మల్టిప్లెక్సుల్లో, మాల్స్‌లలో పార్కింగ్ రుసుము



**కావలి, మార్చి27 ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం మల్టిప్లెక్సుల్లో, మాల్స్‌లలో పార్కింగ్ రుసుము వసూలు క్రమబద్ధీకరిస్తూ జిఓ ఎంఎస్ 44ను విడుదల చేసిందని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. కొత్తగా విడుదల చేసిన ఉత్తర్వులను అనుసరించి పార్కింగ్ వసూలుకు కొన్ని నిబంధనలు అమల్లోకి వచ్చాయన్నారు. 30 నిముషాలవరకు పార్కింగ్ రుసుము పూర్తిగా ఉచితమన్నారు. 30 నిముషాలనుండి గంటవరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టిప్లెక్సుల్లో, మాల్స్‌లలో కొనుగోలు చేసిన వస్తువుల తాలూకు బిల్లులుకాని, సినిమా టికెట్లు చూపించినట్లయితే ఉచితమన్నారు. గంటకుపైగా పార్కింగ్ చేసిన వాహనచోదకులు సినిమాటికెట్లు, ఇతరత్రాబిల్లులు చూపిస్తే ఉచితమేనన్నారు. ఆధారం చూపని వారినుండి రుసుము వసూలు చేసుకోవచ్చునన్నారు. పై రుసుములకు సంబంధించి కొత్త నిబంధనలు ఏప్రిల్ 1వ తేదినుండి అమలు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే



**ఉదయగిరి, మార్చి27, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరిలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించి, అర్జీలు స్వీకరించారు. పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సీతారాంపుం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు చెందిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ ని చేయించుకోవాలి



**కోవూరు మార్చి 27 ప్రభాతవార్త :** జిల్లాలోని రేషన్ కార్డుదారులంతా తప్పనిసరిగా ఈకేవైసీని నమోదు చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి అంకయ్య తెలిపారు ఈ మేరకు ఆయన కోవూ రు పట్టణ పరిధిలో గురువారం సాయంత్రం ఆయన ఈకే వేసి నమోదు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈకేవైసీ కార్యక్రమం డీలర్ల దగ్గర ఉన్న ఈపాస్ మిషన్ లో గాని గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న వీఆర్వోల లాగిన్ లో గాని తమ ఈ కేవైసీని వారు ఈనెల 31 తేదీలాగా నమోదు చేసుకోవాలన్నారు జిల్లా వ్యాప్తంగా 72 15 67 రేషన్ కార్డులు ఉండగా అందులో2004581 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు వారిలో1802630 మంది ఈకేవైసీ చేయించుకోగా ఇంకా201051 మంది పెండింగ్ లో ఉన్నారన్నారు వారందరూ తప్పనిసరిగా ఈనెల 31వ తేదీలోగా ఈకేవైసీని నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోవూరు తాసిల్దార్ నిర్మలానంద బాబా రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు

## 7 మంది సిబ్బంది పై చార్జెస్ ఫ్రేమ్

**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 27,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా రాపూరు మండలము నందు డి.ఆర్.డి.ఏ వెలుగులోని సంఘ బంధం మరియు పొదుపు సంఘాల నుండి సంఘ సభ్యులకు తెలియ కుండా నిధులు దుర్వినియోగము చేశారని, విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి ప్రజా విజ్ఞప్తుల రోజున అర్జీ ఇవ్వడము జరిగింది అని జిల్లా కలెక్టర్ కోరిన విధంగా విచారణ చేసి నివేదిక సమర్పించవలసి నదిగా ఆదేశించడ మైనది. కలెక్టర్ ఆదేశముల ననుసరించి రాపూరు మండలంనకు విచారణ కొరకు 9 మంది సభ్యులతో కూడిన టీం ను వేయడము జరిగినది. విచారణ టీము సభ్యులు వచ్చిన అర్జీ ప్రకారము మండలములో సంఘాలు, సంఘ బంధాలు, సబ్యులు, సిబ్బందితో విచారణ చేసి నివేదిక ను ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి సమర్పించడమైనది. నివేదిక ప్రకారము రాపూరు మండలంలో 1 కోటి 41 లక్షలు దుర్వినియోగము జరిగినట్లుగాను, అందులో 57 లక్షలు రికవరీ క్రింద జమ చేసినట్లుగాను, ఇంకను 84 లక్షలు రికవరీ చేయవలసి వున్నదని తెలిపియున్నారు. విచారణ నివేదిక ననుసరించి రాపూరు మండలంలో నిధులు దుర్వినియోగం జరిగిన సమయములో పని చేసిన 7 మంది సిబ్బంది పై చార్జెస్ ఫ్రేమ్ చేయడము జరిగినది. వారి వివరణ అనంతరము తదుపరి చర్యలు తీసుకోనబడునని తెలియపరచడమైనది.

## వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా



**దగదర్తి, మార్చి27, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలో జరగాల్సి న వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. శ్రీరాంపురం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ మహిళకు ఉద్యోగం రావడంతో వైస్ ఎంపీపీ బాధ్యతలు నుంచి తప్పుకుంది. ఆమె స్థానం భర్తీ చేయడానికి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఇవ్వగా గురువారం ఉదయం 10గంటలకు జరగాల్సి న ఎన్నికలు ఎంపీటీసీ సభ్యులు పది మంది సభ్యులు ఉండగా ఎవరు రాకపోవడంతో రేపటికి వాయిదా వేసినట్లు ఆర్వో తెలిపారు.

## మసీదులో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఉదయగిరి, మార్చి27, ప్రభాతవార్త :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉదయగిరి మండలం దాసరపల్లి గ్రామంలోని మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. అనంతరం ఇచ్చిన ఇఫ్తార్ విందును స్వీకరి ంచారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ జిల్లా పరిస్థితి చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, ఎస్‌కే రియాజ్, చీకటి రవీంద్రబాబు, సీహెచ్ బయన్న, చంద్ర మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## యూటీఎఫ్ పోరుబాటను విజయవంతం చేయండి



**రాపూరు,మార్చి27ప్రబాతవార్త :** రాష్టంలో విద్యా సమస్యలు,ఆర్థిక బకాయిలపై యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో నిర్వహించే పోరు బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. గురు వారం రాపూరులోని యూటిఎఫ్ కార్యలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో నాయకులు విద్యా రంగానికి సంబందించిన జరిగిన మార్పులు,సమస్యలపై మాట్లాడారు. ఇందులో మండల విద్యాశాఖాధికారి ప్రాతినిద్యంపై చర్చించారు. ప్రభుత్వం విద్యా సంస్కరణలలో భాగంగా మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును స్వాగతిస్తూనే దాఇ పరిధిలో గల పాఠశాలలను కనుమరుగు కాకుండా కాపాడుకోవలసిన భాద్యతపై సీనియర్ నాయకులు పి. హరిప్రసాద్ రెడ్డి వివరించారు.ఈ సందర్బంగా ఉపాధ్యాయుడు షేక్ రియాజ్ యూటిఎవ్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిట్ మెంబర్ ఆర్.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు టి.హరిప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.శివ సాయి,సీనియర్ నాయకులు కె. నాదానంద రావు, బి.అంకయ్య, సిహెచ్ సుందరయ్య, కె.వి.బి బాల ప్రసాద్, సుబ్రమణ్యం, సురేష్, డి. రాజేష్, ధనుంజయ చారి,యం.శ్రీనివాసులు తదితరులున్నారు.

## వేదింపుల నుంచి కాపాడండి - ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

**ఉదయగిరి, మార్చి27, ప్రభాతవార్త :** ఉదయగిరి డివిజన్ ప్రకృతి వ్యవసాయ ఎంటీ ఇన్‌ఛార్జీ కాకొళ్ళు రామ్‌మోహన్ వేదింపుల నుంచి విముక్తి కలిగించాలంటూ నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు సిబ్బంది వినతిపత్రం ద్వారా మొరపెట్టుకున్నారు. అతను బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి కుల వివక్ష పేరుతో సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నాడని అతని వేదింపులకు ఉద్యోగం చేయలేక వదిలిపెట్టలేక మానసిక వేదన అనుభవిస్తున్నామని సిబ్బంది తెలియజేశారు. గతంలో పని చేస్తున్న డివిజన్ ఇన్‌ఛార్జీని తక్కువ కులం అన్న కారణంగా ఎంతో మానసిక వేదనకు గురిచేసి తనకు తానుగా ఉద్యోగం నుంచి తప్పుకునే విధంగా చేశాడని అతని ఇంటి పేరు కాకొళ్ళు రామోన్మన్ అయితే కాకర్ల రామ్‌మోహన్ రా తమ్ముడుగా చెప్పుకుంటూ చలామణి అవుతున్నాడని ఉన్నత అధికారులకు చెప్పుకుందాం అనుకుంటే వారిని కూడా ప్రభావితం చేస్తున్నారని మహిళలను శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పినట్లు వినకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తానంటూ బెదిరిస్తున్నాడని అతని భార్య నుంచి కాపాడాలని శాసనసభ్యునికి లిఖితపూర్వకంగా విన్నివించుకున్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శాసనసభ్యులకు రాసుకున్న వ్యక్తి పట్టణం ప్రస్తుతం ఉదయగిరి డివిజన్లో చర్చనీయాంశం అయింది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ముత్తుకూరు, మార్చి 27, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మత్స్య కళాశాల అసోసియేట్ బాలసుబ్రమణ్యం అన్నారు. మండలంలోని మల్లూరు పంచాయితీలో జరుగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో ఆయన పాల్గొని క్యాంపును పర్యవేక్షించారు. 30వ తేదిన జాతీయ సేవా పథకం ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా గురువారం ఇంటింటికి క్యాంపు విద్యార్థులు ఇంటింటికి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్. శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌చరణ్ అభిమానుల రక్తదానం



**కావలిరూరల్, మార్చి27 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం తుమ్మలపెంట, రాముడుపాలెం తదితర తీరప్రాంత గ్రామాలకు చెందిన గ్లోబల్‌స్టార్ కొణిదెల రామ్‌చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంనందు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామ్‌చరణ్‌ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడారు. రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ విధంగానే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతిసంవత్సరం రక్తదానం చేయనున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు కళ్యాణ్, దేవకిరణ్, నాగరాజు, రమేష్, దిలీప్, శివయ్య, బాబు, జాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు



**ముత్తుకూరు, మార్చి 27, ప్రభాతవార్త :** నూతనంగా ముత్తుకూరు తహశీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన స్వప్నను మండల టిడిపి నాయకులు గురువారం కలిశారు. టిడిపి మైనారిటీ నాయకులు అబ్దుల్ షఫీవుల్లా, ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ శుంకర శీనయ్య, వార్డు నెంబర్ మణి, షరీఫ్ బాబు, ఫరీద్ బాబు, నాయకులు ఆమెను శాలువతో సత్కరించిన అనంతరం పలు విషయాలపై తహశీల్దార్‌తో చర్చించారు.

## రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి... నిన్ను కావలి ప్రజలు నమ్మరు..!



**కావలి, మార్చి27 ప్రభాతవార్త :** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కావలి ప్రజలు ఇక నమ్మరని జనసేన పార్టీ సీనియర్‌నేత ఎంవి.సిద్ధు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అవినీతి పునాదులమీద నిర్మించిన వైసిపికి చెందిన పేపర్, ఛానల్లో విషపురాతలు రాయించడం మానుకోవాలని ఆయన హెచ్చరికలు చేశారు. ప్రతాప్‌రెడ్డికి గానాబజానా కొట్టేవారిచేత ఎన్నిపోస్టులు పెట్టించినా డబ్బులు పోగొట్టుకోవడ తప్ప ఏమి ఉండదన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గ్రావెల్ తరలిస్తున్నట్లు వక్రపురాతలతో చేస్తున్న విషప్రచారంకు స్వస్తిచెప్పాలన్నారు. ప్రతాప్‌రెడ్డి అధికారంలో ఉన్నపుడు అభివృద్ధి చేసిఉంటే ఇంత ఖర్మ ఉండేది కాదన్నారు. 2019 నుంచి 2024 వరకు రుద్రకోట, ముసునూరులలో కొండలకు గుండుకొట్టి దోచుకున్న సంగతి మాజీ ఎమ్మెల్యే అప్పుడే మర్చిపోయాడా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇటీవలె ప్రతాప్‌రెడ్డి ఆత్మ సుకుమార్‌రెడ్డి గ్రావెల్ అక్రమదందా బయటపెట్టడం అందరికి తెలిసిందేనన్నారు. ఆయనకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యంలేక ప్రతాప్‌రెడ్డి తోకముడిచారన్నారు. ఆయన పాలనలో ఏ పత్రికరాసినా, ఏ ఛానల్ చూపించినా కావలిలో అక్రమగ్రావెల్ భాగోతాలే కనిపించేవన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధి కనపడడం లేదా అని ఆయన తెలిపారు. ప్రజాసమస్యలపై ప్రతాప్‌రెడ్డి పోరాటంచేస్తే తప్పులేదన్నారు. అసత్యప్రచారాలు చేస్తే ఏమితెలియని పక్కజిల్లాల ప్రజలు అనుకోవచ్చునేమోకాని కావలి ప్రజలు ఇకపై నమ్మరన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి అభివృద్ధిచేసి కావలి ప్రజల మనసులు గెలుచుకున్నారన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ప్రతాప్‌రెడ్డి ఉండి పట్టుమని పదిపనులు చేశారా అని ఆయనను ప్రశ్నించారు. ఈ రోజు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధిని సమీక్షించేందుకు కావలి నియోజకవర్గం మొత్తం చూద్దామని ప్రతాప్‌రెడ్డికి సవాలు విసిరారు. అభివృద్ధి పనులకు మాత్రమే గ్రావెల్ వాడుతున్నారన్నారు. మీలాగ వందల ఎకరాల అక్రమలేఅవుట్లకు గ్రావెల్ వాడడంలేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో అమృతపథకం పైలాన్‌ను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన చరిత్ర ప్రతాప్‌రెడ్డిదేనన్నారు. ఇదేస్థానంలో ఎమ్మెల్యే దగుమాటి ఐకాన్ నిర్మించారన్నారు. కావలి పట్టణానికి ఈ ఐకాన్ ఎంతో ఆకర్షిస్తుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి అధికారంలో చేసిన దౌర్జన్యాలు, దోపిడీలు కావలి ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఎమ్మెల్యే దగుమాటి క్యాసినో ఆడిస్తున్నట్లు మరో ప్రచారానికి తెరలేపారన్నారు. కావలిలో క్యాసినో ఎవరు ఆడుతారో, ఎక్కడికి వెళ్లి ఆడుతారో అందరికి తెలుసునన్నారు. ఈ విషయాలపై తాను ఎక్కడికైనా బహిరంగచర్చకు సిద్ధమేనని జనసేనపార్టీ కావలి సీనియర్ నేత ఎంవి.సిద్ధు సవాల్ విసిరారు.

## 8 మంది డ్రాప్‌అవుట్స్‌ను పాఠశాలలో చేర్పించిన ఎంఇఓ



**సీతారామపురం మార్చి 27 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలో డ్రాప్ బాక్స్‌లో ఉన్న బడిబయట విద్యార్థిలను ఎంఇఓ ఎస్‌కె మస్తాన్‌బసినేనిపల్లిలో ఇద్దరు విద్యార్థులను ,పండ్రింగిలో నలుగురు విద్యార్థులను,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరిని ,సీతారామపురంప్రాథమిక పాఠశాలలోని ఒకర్ని మొత్తం మండలంలో 8 మంది విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించడం జరిగిందని అన్నారు.5 వ తరగతిలో చేరిన అమ్మాయిల తల్లిదండ్రులకు ఎక్కడైన వలస వెళ్ళ వలసి వచ్చినా మీ పిల్లలను దగ్గరలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అడ్మిషన్ చేసిన ఎడల అక్కడ ఇంటర్ మీడియట్ వరకు అన్ని వసతులతో కూడిన ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందిస్తారని అక్కడ కేవలం అమ్మాయిలు మాత్రమే ఉంటారని తెలియజేశారు.

## విశ్వోదయ బాలుర, బాలికల పాఠశాలల్లో సిబ్బంది ఖాళీలను భర్తీచేయాలి

### విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, పలుసంఘాల బాధ్యులు శారద

**కావలి, మార్చి27 ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎయిడెడ్ స్కూళ్లలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల పరీక్షల ద్వారా పదవీవిరమణ వలన ఖాళీ అయిన ఉపాధ్యాయ, కార్యాలయ సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సమాచారం ఉందని కావలి విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాల విశ్రాంత ప్రధానో పాధ్యాయిని, పలుసంఘాల బాధ్యురాలు చాకలికొండ శారద తెలిపారు. కావలి విశ్వోదయ బాలుర, బాలికల పాఠశాలల్లోని టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది ఖాళీలనుకూడా వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రముఖ విద్యాదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి 1952లో స్థాపించిన స్వర్ణోత్సవాలను జరుపుకుందన్నారు. స్టేట్ ఫస్ట్‌ర్యాంక్, ఇతర స్టేట్ ర్యాంక్‌లను సాధించిన విశ్వోదయ బాలుర, బాలికల పాఠశాలల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం బాధాకరమన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు మంచి విద్య అందించడమే ధ్యేయంగా స్థాపించబడిన ఈ పాఠశాలల పునర్వైభవానికి ఏకైకమార్గం సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడమేనన్నారు. ప్రభుత్వ ఎస్సి, ఎస్టి, బిసి, సంక్షేమ వసతిగృహాల్లో ఉంటూ పలువురు పేద విద్యార్థులు హాస్టళ్లకు సమీపంలో ఉండే ఈ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్నారన్నారు. ఉన్నత, మధ్యతరగతి వర్గాల పిల్లలు కూడా పోటీలుపడుతూ ఈ పాఠశాలల్లో చదువుకుంటున్నారన్నారు. స్టేట్ ర్యాంకులను సాధించిన ఘనచరిత్ర ఈ పాఠశాలలదేనన్నారు. విద్యతోపాటు విలువలు, క్రీడా సాంస్కృతిక సహవిద్యాంశాలలో చక్కటి శిక్షణ ఈ పాఠశాలల్లో లభిస్తుందన్నారు. విశాలమైన ప్రాంగణం, చక్కటి రూపురేఖలు ఉన్న తరగతి గదులు, పాఠశాలకు క్రీడాస్థలాలు, గ్రంధాలయ, ప్రయోగశాలలు అన్ని వసతులతో ఈ రెండు పాఠశాలలు ఉన్నాయన్నారు. అయితే, బోధన, బోధనేతర సిబ్బంది కొరత తీర్చడం ప్రభుత్వ కనీసభాధ్యత అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ ఖాళీలను భర్తీచేసి పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉచిత నైపుణ్యవిద్యను అందించేందుకు దోహద పడాలని ఆమె కోరారు.

## జగదేవిపేటలో పశువైద్య శిబిరం




**ఇందుకూరుపేట, మార్చి27, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట పశువైద్యశాల పరిధిలోని కొమరిక గ్రామం నందు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ జి.నాగేంద్ర వేసవి కాలంలో పాడి రైతులు తీసుకో వాల్సినటువంటి తగు జాగ్రత్తలు గురించి వివరించి తదుపరి 14 గేదెలకు చూడి నిర్ధారణ పరీక్షలు, 20 దూడలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది. అదే విధంగా 8 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ, అనారోగ్యంతో ఉన్నటువంటి పశువులకు చికిత్స పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.నాగేంద్ర, ఐఏఎస్ కరిముల్లా, ఏహెచ్‌ఏలు గీతమ్మ, శ్యామల, గోపాల్‌మిత్రలు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన హరీష్‌రెడ్డి



**సీతారామపురం మార్చి 27 ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన నవోదయ విద్యాలయ పరీక్షలలో సీతారామపురంలోని కేరళా ఇంగ్లీషు మీడియం స్కూల్‌కి చెందిన విద్యార్ధి కె. హరీష్‌రెడ్డి ఎంపికైయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కురుచెన్ తెలిపారు. నవోదయ విద్యాలయాలలో 6 వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించారని తెలిపారు. విద్యార్ధికి, పాఠశాల సిబ్బందికి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## లోక్‌అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి



**కావలిరూరల్, మార్చి27 ప్రభాతవార్త :** లోక్అదాలత్‌పై అవగాహన పెంచుకుని కక్షలు, కార్పణ్యాలులేని సమాజం నిర్మించుకోవాలని లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి గురువారం తెలియచేశారు. కోర్టుకురాని కేసులు, పెండింగ్‌కేసులు ఖర్చు, కాలయాపనలేని, అప్పీలులేని అంతిమతీర్పులను లోక్అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు లోక్అదాలత్‌లో కక్షదారులకు సత్వరన్యాయం అందుతుందని తెలియచేశారు. లోక్అదాలత్‌లో నిరుపేదలకు, ఎస్సి, ఎస్టిలకు ఉచిత న్యాయసహాయము, న్యాయసలహాలుకూడా ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. కావలి, బోగోలు, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలనుండి కక్షదారులు సత్వరన్యాయంకొరకు ఈ లోక్అదాలత్‌సేవలను వినియోగించుకుని ప్రశాంతంగా జీవించాలని తెలియచేశారు.

## మహిళా కమీషన్ పై మహిళలు అవగాహన పెంచుకోవాలి



**కావలిరూరల్, మార్చి27 ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు మహిళాకమీషన్‌పై అవగాహన పెంచుకుని రక్షణ పొందాలని కావలి లోక్అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి తెలియచేశారు. కావలి పట్టణంలోని కొనదిన్ని గిరిజనకాలని అంగ్‌వాడి కేంద్రం ఆవరణంలో మహిళాచట్టాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం. మాలకొండారెడ్డి మాట్లాడారు. మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధిచెందుతూ ముఖ్యంగా మహిళాకమీషన్ రాష్ట్రస్థాయిలో ఉంటుంది. దీనిపై అన్యాయానికి గురైన మహిళలు రక్షణకొరకు ఫిర్యాదుచేసి రక్షణ పొందాలని తెలియచేశారు. చిన్నారులకైతే 181 హెల్ప్‌లైన్ సహాయం తీసుకుని రక్షణ పొందాలని కోరారు. గిరిజనులు నిరుపేదలుగా సమాజంలో జీవిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన లేకపోవడంవల్ల పేదరికంతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసంస్థలు, అధికారులు నిరుపేదలైన గిరిజనులను చైతన్యపరచి గిరిజన సంక్షేమ పథకాలను వినియోగించుకుని వారు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రాలద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలని పెద్దలు వెంకటరమణయ్య, అంగన్‌వాడి కార్యకర్త పద్మకుమారి, మహిళలు పాల్గొన్నారు.

## బెట్టింగ్ మాఫియాని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు



**నెల్లూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త :** బెట్టింగ్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ నెల్లూరు నగర డి.ఎస్.పి కార్యాలయంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి నగర డిఎస్‌పి సింధు ప్రియాకి వినతి పత్రం అందజేశారు. బెట్టింగ్ మాఫియా బారిన పడి ఎంతోమంది యువత పెడద్రోవ పడుతు న్నారని.. డిఎస్పికి వారు వివరించారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ నెల్లూరులో రోజురోజుకు బెట్టింగ్ మాఫియా జోరుగా విస్తరిస్తుందన్నారు. ఎంతోమంది యువత ఈ బెట్టింగ్ మాఫియా వలలో చిక్కుకొని వారి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెట్టింగ్ మాఫియా పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బెట్టింగ్ మాఫియా ఆగడాలను అరికట్టే విధంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. మా నాయకులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బెట్టింగ్ మాఫియాను అరికట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి స్థాయి లో సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిపర్తి ఉప సర్పంచ్ ఎన్నిక ప్రశాంతం

**పొదలకూరు, మార్చి 27, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని మేజర్ పంచాయితీ అయిన తాటిపర్తి ఉపసర్పంచ్‌గా కర్పూరం పెంచల లక్ష్మమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఇక్కడ ఉపసర్పంచిగా ఉన్న వ్యక్తి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఈపంచాయతీలో మొత్తం 14 వార్డు స్థానాలు ఉండగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులకు ఐదు వార్డు స్థానాలు ఉన్నాయి. ఇటీవల ముగ్గురు వార్డు సభ్యులు టిడిపికి మద్దతు తెలిపడంతో వారి బలం ఎనిమిదికి చేరింది. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికలో మూడవ వార్డు మెంబర్ కర్పూరం పెంచల లక్ష్మమ్మ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి వీరయ్య ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం ఆమె చేత పదవి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఇంచార్జ్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ పదవికి తెలుగుదేశం పార్టీ మద్దతుతో పెంచల లక్ష్మమ్మ ఎన్నిక కావడంతో ఆమెను గ్రామ టిడిపి నాయకులు అభినందించారు.తాటిపర్తి సమస్యాత్మక గ్రామం కావడంతో నెల్లూరు డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు నేతృత్వంలో పోలీసులు ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నిక ప్రశాంతంగా ముగి ంది.

## విడవలూరు ఎంపీపీ స్థానం టీడీపీ కైవసం



**విడవలూరు, మార్చి 27, ప్రభాతవార్త :** మండలంలో జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికల్లో టిడిపి కై వసం చేసుకుంది కోవూరు నియోజకవర్గంలో శాసన సభ్యు రాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభివృద్ధి సంక్షేమని గుర్తించి ఎనిమిది మంది వైసిపి ఎంపీటీసీలు టిడిపి ఎంపీటీసీకి మద్దతు పలికి ఏ కుల శేషమ్మను ఏనుకున్నారు. అనంతరం ఎంపీపీగా శేషమ్మ ప్రమాణ స్వీకారంచేసి బాధ్యతలు చేపట్టారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయం ఎదు టజై టిడిపి, జై ప్రశాంతమ్మ అంటూ నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం ఈ సందర్భంగా టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు చేస్తున్న కూటమి నాయకత్వం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సుపరి పరిపాలన అందించడంతో ఎంపీటీసీలు స్వచ్ఛందంగా వారి మద్దతు తెలిపి ఎంపీపీని ఎన్నుకున్నారని తెలియజేశారు. అనంతరం ఎంపీపీతో పాటు ఎనిమిది మంది ఎంపీటీసీలకు ఘన సన్మానం చేశారు. ఎంపీపీ, ఎంపీటీసీలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మండల ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, విజయభాన్ రెడ్డి, పాశం శ్రీ రెడ్డి, పురందరెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తివోలు సత్యం రెడ్డి, దూది విజయ రాఘవన్, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, హిమం బాషా, ఎస్ కే రఫీ, అయ్యప్ప, తుళ్లూరు మాధవ్, రఘు, ఆవుల రవిచంద్ర, నాటారు విజయ్ కుమార్, కుడుముల మల్లికార్జున్, మినంగారు తాతారావు, బాబు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెంటే నడుస్తాం : ఎంపీటీసీలు



**విడవలూరు, మార్చి 27, ప్రభాతవార్త:** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెంట నడవాలని విడవలూరు మండల 9 మంది ఎంపీటీసీలు స్వచ్ఛందంగా ఎంపీపీ ఉప ఎన్నికల్లో పాల్గొన్నారు. దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి సమక్షంలో తాసిల్దార్ కార్యాలయ ఆవరణం నుండి ఎన్నికల జరిగే స్థానిక ఎంపీడీ కార్యాలయం వరకు ప్రశాంతి రెడ్డి జై జై అంటూ ఎన్నికలు జరిగే ప్రాంగణం వరకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసే సేవలను గుర్తించి ఆమె వెంట నడవాలని ఆలోచనతో 9 మంది ఎంపీటీసీలు ముందుకొచ్చామన్నారు. అనంతరం ఉప ఎంపీపీ ఎన్నికల్లో పాల్గొని ఎంపీపీ ఏకుల శేషమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీహరి రెడ్డి, ఐ టి డి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య వొలు సత్యం రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, పొన్నలూరు పురంధర్ రెడ్డి, ఎస్ కే రఫీ, దిలీప్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 29న ఆత్మకూరు మంత్రి పర్యటన



**ఆత్మకూరు, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి, ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి శనివారం ఆత్మకూ రులో పర్యటిస్తారని మంత్రి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆత్మ కూరు బస్టాండ్ సెంటర్‌లో పతాకావిష్కరణ గావిస్తారన్నారు. అనంతరం 10గంటలకు ఆత్మకూరు మండలంలోని మహిమలూరులో నిర్వహించే మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తారన్నారు. 10.30 గంటలకు మహిమలూరు పంచాయతీలోని కోటపాడు గ్రామానికి 74లక్షలతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తారన్నారు. 11.30గంటలకు ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే బడ్జెట్ సమావేశంలో పాల్గొంటారని వారు తెలిపారు.

## రైతులకు వవ్వేరు బ్యాంకు సేవలు అద్భుతం మహాజన సమావేశంలో రైతుల వెల్లడి





**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త :** వవ్వేరు కో- ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ సొసైటీ సేవలు అద్భుతమని రైతులు,సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం పర్సన్ ఇన్‌చార్జి కట్టా సుబ్రమణ్యం నేతృత్వంలో జరిగిన మహాజనసభలో సిఇఒ ఎం.శ్రీనివాసులు 2025- 26 కు సంబంధించిన అంచనా బడ్జెట్‌ను మహాజన సభలో సభ్యులకు వివరించారు.2025-26 అంచనా ఆదాయం 2 కోట్లా 27 లక్షలా 90 వేలు రూపాయాలు ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు తెలియజేశారు. అనంతరం పర్సన్ ఇన్‌చార్జి కట్టా సుబ్రమణ్యం మాట్లాడుతు వవ్వేరు బ్యాంకు పరిధిలో 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా 1946 పుట్లు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.దీనికి సంబంధించి రైతులు వెంటనే నగదు కూడా చెల్లించినట్లు తెలిపారు.సిఎంఆర్‌కి ధాన్యం తోలిన రైతులందరికి వెంటనే నగదు చెల్లించడం జరిగిందని అన్నారు.అనంతరం సీనియర్ నాయకులు ముత్యాల గురునాథం మాట్లాడుతు ప్రభుత్వం ప్రకటించినంత జరగడం లేదని,రైతులు ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ప్రచారం లోపించందని అన్నారు.వవ్వేరు బ్యాంకు పరిధిలో ఉద్యోగస్తులు వాళ్ళ విధి నిర్వహణ మాత్రం సంతృప్తికరంగా చేశారని ఆయన ప్రశంసించారు.అనంతరం పంచేడుకు చెందిన రైతులు అమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతు వవ్వేరు బ్యాంకు పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందని అన్నారు. బ్యాంకు పరిధిలో ట్రాక్టర్లు కూడా రుణాల మీద ఇస్తే బాగుంటుందని అన్నారు.దీనిపై స్పందించిన పర్సన్ ఇన్‌చార్జి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి కృషి చేస్తామన్నారు. మినగల్లు కు చెందిన రైతు బొర్రు రాము మాట్లాడుతు వవ్వేరు బ్యాంకు పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో బాగా ఉపయోగపడ్డాయని అన్నారు. వినయ్‌నారాయణ,సురేష్‌రెడ్డి, అమర్‌నాద్‌రెడ్డి ఇక్కడ సమస్యలు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళడం వల్ల చాలా మేలు జరిగిందని అన్నారు. వవ్వేరు బ్యాంకు పరిధిలో రెండు మూడు గ్రామాలకు సంబందించి కల్లాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. పర్సన్ ఇన్‌చార్జి కట్టా సుబ్రమణ్యం మాట్లాడుతు ప్రభుత్వం ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు కి సంబందించిన రైతులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ డిగ్రీకళాశాలల రాష్ట్ర జనరల్ కార్యదర్శి "గుంటుపల్లి"



**కావలి, మార్చి27 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రేవేట్ డిగ్రీకళాశాలల మ్యానేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ కార్యదర్శిగా కావలి ఎమ్మెస్సార్ డిగ్రీకళాశాల కరస్పాండెంట్, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. మంగళగిరిలోని వైష్ణవి కళ్యాణమండపంలో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్రానికి చెందిన దాదాపు 250 మంది వివిధ కళాశాలల కరస్పాండెంట్స్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీకళాశాలల రాష్ట్ర జనరల్ కార్యదర్శిగా గుంటుపల్లి రాజ్‌కు మార్ చౌదరిని ఏకగ్రీవంగా ఎంపికచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడారు. కళాశాలల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకునివెళ్లి సమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తనపై ఎంతో నమ్మకంఉంచి అవకాశం కల్పించిన కరస్పాండెంట్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రాజ్‌కుమార్‌చౌదరిని ఘనంగా సత్కరించారు.

## ఇందిరానగర్ ముస్లిం ప్రార్ధనామందిరాన్ని పరిశీలించిన కమీషనర్



**కావలి, మార్చి27 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని ఇందిరానగర్‌వద్ద ఉన్న ముస్లిం ప్రార్ధనామందిరాన్ని మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రార్ధ నామందిరం, పరిసరప్రాంతాలను పరిశుభ్రంచేయాలని శానిటరి ఇన్స్‌పెక్టర్లను ఆయన ఆదేశించారు. రంజాన్ పండుగకు ముస్లింల ప్రార్ధనలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట శానిటరి ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రవీంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



**నెల్లూరు, మార్చి27, ప్రభాతవార్త - వైద్యం :** ఇటీవల మృతి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పత్తి రవీంద్రబాబు కుటుంబాన్ని నెల్లూరు నగరంలోని కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపంలోని నివాసంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ పరామర్శలో ఆయనతో పాటు పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**వరికుంటపాడు, మార్చి27, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో తోటలచెరువుపల్లి, వరికుంటపాడు గ్రామాల్లోని ముస్లింలకు రంజాన్ తోఫాను గురువారం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త కొట్టె వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు రసూల్ పఠాన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఏర్పడిన పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా వెలుగులు నింపాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను అందజేస్తున్నామని అన్నారు. అన్ని వర్గాలను ఉన్నత స్థానంలో నిలపడమే జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారని కొనియాడారు. రంజాన్ పండుగను పురష్కరించుకుని సొంత నిధులతో బియ్యం, నూనె, సేమియా, చక్కెర ఇతర వస్తువులను అందజేసి ప్రతి ఒక్కరూ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకునేలా తోడ్పాటు అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి రవీంద్ర, నాయకులు కాకుమాని వెంకట్, గుమ్మలంపాటి వెంగళరావు, మారెళ్ళ రజాక్, మానం నిఖిల్, దగ్గుపాటి రవి, సురేష్, టీడీపీ నేతలు, జనసేన 7 మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై డీ ఎల్ పీ ఓ విచారణ



**వింజమూరు, మార్చి27, ప్రభాతవార్త :** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ నిధుల దుర్వినియోగం ఫిర్యాదుపై గురువారం కందుకూరు డీఎల్‌పీఓ కృష్ణమోహన్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంచాయతీ నిధులు సర్పంచ్ ప్రమేయం లేకుండా కార్యదర్శి దుర్వినియోగపరిచారని సర్పంచ్ డీపీఓకి ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు మేరకు అప్పటి డీఎల్పీఓ విచారణ చేపట్టి కార్యదర్శి రికార్డులను అందించలేదని ఉద్దేశంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారులను కలిసి నిధుల దుర్వినియోగం కాలేదని తనకు ఎలాంటి ప్రమేయం లేదని మరలా మరొకసారి విచారణ జరిపించాలని కోరడంతో జిల్లా అధికారులు కందుకూరు డీఎల్‌పీఓని విచారణాధికారిగా నియమించారు. ఈ క్రమంలో ఆయన గురువారం కాటేపల్లి గ్రామానికి చేరుకొని రికార్డులను పరిశీలించి సర్పంచ్ కార్యదర్శులతో విడివిడిగా మాట్లాడి వారి వద్ద నుండి సమగ్ర సమాచారాన్ని సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పూరి విజయలక్ష్మీ, ఈవోపీఆర్డీ గోపి శ్రీనివాస్, కార్యదర్శి ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను పరిశీలించిన కమీషనర్



**కావలి, మార్చి27 ప్రభాతవార్త** ఇందిరానగర్ సమీపంలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఇంజనీరింగ్ సిబ్బందికి తగిన సూచనలు అందచేశారు. ఆయన వెంట డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సాయిరామ్, ఎఈలు, శానిటరి ఇన్స్‌పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 1 నుండి మహిళలకు కుట్టు శిక్షణ



**రాపూరు, మార్చి27ప్రభాతవార్త :** ఏప్రిల్ నెల 1వ తేది నుండి మండలంలో 100 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు నెల్లూరు బిసి కార్పోరేషన్ కుట్టుశిక్షణ పర్యవేక్షణ సిబ్బంది సుమతి,పద్మావతిలు తెలిపారు. గురువారం ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సంబంధించి వారు యంపీడీఓ మారెళ్ళ భవానితో కలసి శిక్షణా ఇచ్చేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఇందులో బాగంగా రెవెన్యూ కార్యలయం ఆవరణలో వున్న విద్యాశాఖ భవనాన్ని, సంఘమిత్ర మీటింగ్ హాల్‌ను పరిశీలించారు. శిక్షణకు సంబందించి సంఘమిత్ర సమావేశ మందిరం అనుకూలంగా వుంటుందని వారు తెలిపారు. రెండు రోజులలో శిక్షణ ఇచ్చేందుకు 25 మిషన్లు ఇక్కడకు వస్తాయని, ఏప్రిల్ 1 నుండి రెండు షిప్టులుగా మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ధరఖాస్తులు సచివాలయం ద్వారా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ వీరి వెంట మండల పరిషత్ కార్యాలయం పర్యవేక్షణాధికారి దామోదర్ రెడ్డి, కార్యాలయం సీనియర్ సహాయకుడు పి.చంద్రశేఖర్ తదితరులున్నారు.

## మరపురాని మహానేత చెన్ను బాలకృష్ణా రెడ్డి



**రాపూరు, మార్చి27ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గ రాజకీయాలలో మరపురాని మహానేతగా దివంగత రాపూరు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షులు దివంగత చెన్ను బాలకృష్ణా రెడ్డి అని పలువురు వక్తలు కోనియాడారు. చెన్ను బాలకృష్ణా రెడ్డి ద్వితయ వర్ధంతి సందర్భంగా రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో ఆయన నిలువెత్తు చిత్రపతాన్ని ఏర్పాటు చేసి పలువురు నాయకులు,అధికారులు, చెన్ను అభిమానులు ఆయన చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో అనేక మందికి బాలకృష్ణా రెడ్డి రాజకీయంగా ఎదిగేందుకు తోడ్పడినట్లు తెలిపారు. మండలంలో అనేక మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను ఆయన వివిద రంగాలలో కల్పించారని, ఆయన జీవించినంత కాలం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేసి ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరి హృదయాలలో నిలిచిపోయారన్నారు. నేడు ఆయన మన మధ్య లేనప్పటికి ఆయన అశాయలను కోనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు సోసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి,తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ,ఉపాధ్యాక్షుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, అకిలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, యంపీడీఓ మారెళ్ళ భవాని, ఎస్ఐ వెంకట రాజేష్,డిప్యూటీ తహశిల్దార్ అశోక్,జనసేన నాయకురాలు కోండాపురం కస్తూరి, పలువురు తెలుగుదేశం,జనసేన,బిజేపి పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున చెన్ను అభిమానులు పాల్గోన్నారు.

## 30న కోనలో ఉగాది పర్వదిన వేడుకలు



**పెంచలకోన(రాపూరు), మార్చి27ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఈ నెల 30వ తేది ఆదివారం నూతన తెలుగుసంవత్సరాది ఉగాధి పర్వదిన వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు ఇందులో బాగంగా ఉదయం 4 గంటలకు శ్రీవార్లకు పట్టు వస్త్రముల సమర్పణ అనంతరం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం నిర్వహిస్తారన్నారు. ఉదయం 5 గంటలకు స్వామి వార్లకు పూలాంగి సేవ వుంటుందని చెప్పారు. ఉదయం 8.30 గంటలకు స్వామి వారికి బంగారు గరుడవాహన సేవ,క్షేత్రోత్సవం నిర్వహించడం జరగుతుందన్నారు. 10.30 గంటలకు నూతన ఏడాదికి సంబంధించిన పంచాంగ శ్రవణం, 11 గంటలకు స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని, సాయంత్రం 6 గంటలకు గోనుపల్లిలో స్వామి వారికి ఉగాధి గ్రామోత్సవం నిర్వహించడం జరగుతుందన్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి నిర్వహించే ఉగాధి పూజా కార్యక్రమాలలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నేడు ఇఫ్తార్ విందు

**నెల్లూరు సిటీ, మార్చి 27, ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు.

## నడిరోడ్డుపైన అడ్డంగా నిలుపుతున్న భారీ వాహనాలు

## ప్రమాదాలకు కారణాలు అవుతున్నా పట్టించుకోని అధికారులు





**మనుబోలు మార్చి 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలులో జాతీయ రహదారిపై నిత్యం ఎన్నో వాహనాలు వేగంగా రాకపోకలు సాగిస్తుంటాయి.కాని రోడ్డుపక్కన ఇరువైపుల పెద్దపెద్ద వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలిపి వేస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మనుబోలులో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద నుండి మనుబోలు పోలీస్ స్టేషన్ వరకు రోడ్ల పక్కన పలు షాపులు హోటళ్ళు వాటి ముందు వాహనాలు నిలిపివేయడంతో పిల్లలు పాఠశాలకు, మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే మహి ళలు,ముసలివారు వెళ్లాంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. పిల్లలు ,మహిళలు వాహనాల వెనుక నుండి రోడ్డు దాటుతు ప్రమాదాలకు గురౌతున్నారు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా రాంచరణ్ జన్మదినోత్సవ వేడుకలు



**నెల్లూరు , మర్చి 27 ప్రభాతవార్త వైద్యం :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకలను గురువారం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక రెడ్ క్రాస్ లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరన్ని నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈశిబిరంలో యువత పేదసంఖ్యలో రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, సుందర్ రామిరెడ్డి, జమీర్, గుణుకుల కిషోర్, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు రవికుమార్, కృష్ణారెడ్డి, నెల్లూరు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు సురేష్, రామ్ చరణ్ యువత అధ్యక్షులు మేకల ప్రసాద్ యాదవ్, గుర్రం కిషోర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి



**నెల్లూరు, మార్చి27, ప్రభాత వార్త-వైద్యం :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ప్రధాన లక్ష్యంగా వద్యులు, సిబ్బంది పని చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. గురువారం నగరంలోని దుర్గామెట్ట ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూ.15లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రశూతి హాస్పిటల్‌లో ఓపీ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో పేద, నిరుపేద సామాన్య మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా ఈ జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మడవర్తి శ్రీనివాసులు గౌడ్, బోడె వీర బ్రహ్మారెడ్డి, మొగరాల సురేషన, దారా మల్లి, అబీదా సుల్తానా, హాస్పిటల్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం కాకాణి



**నెల్లూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త** కాకాణిపై కేసు నమోదైనప్పటి నుండి గత నాలుగు రోజులుగా కాకాణి నివాసానికి భారీగా తరలివస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాకిడితో ఆయన నివాసంకిక్కిరిసింది. కాకాణితోభేటీ అయినకోవూరు మాజీ శాసన సభ్యులు నల్ల పురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, సిటీ ఇంచార్జి ఎమ్మెల్సీ పర్వతరెడ్డిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు విజయ డైరీ చైర్మన్ కొం డ్రెడ్డి రంగారెడ్డి. జిల్లా వైసీపీ నాయకులు భారీ నివాసానికి తరలివస్తున్నారు. కాకాని గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం తప్ప, భయపడే ప్రసక్తేలేదు. నాకోసం గత నాలుగు రోజులుగా రేయింబవళ్లు మా నివాసం వద్దే, నాకు రక్షణగా నిలబడిన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులను, కార్యకర్తలను చూస్తే, గర్వంగా అనిపిస్తుంది. జగనన్న నాయకత్వంలో ఏ చిన్న కార్యకర్తకు అన్యా యం జరిగినా, సంఘటితంగా అందరం నిలబడతామనే స్ఫూర్తి నింపిన నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హ్యాట్సాఫ్.. కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు పన్ని అక్రమ కేసులు బనాయించి, జైళ్లకు పంపాలని చూస్తే, ప్రజలు తిరగబడి రోడ్లపై వస్తారని, నాపై మోపిన అక్రమ కేసు విషయంలో రుజు వైంది. పోలీసులు మాత్రం రోజుకు ఒక్కరిని తీసుకువచ్చి, తప్పుడు స్టేట్ మెంట్లు నమోదు చేసే పనిలో బిజీ బిజీగా ఉన్నారు. పోలీసు వ్యవస్థ పక్షపాత వైఖరి వ్యవహరిస్తున్నా, న్యాయస్థానాల ద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకం మాకు ఉంది అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తామంటున్న ఉడత బెదిరింపులకు భయపడేవారు ఎవ్వరూ లేరు అని తెలిపారు. నాపై అక్రమ కేసు విష యంలో నాకు అండగా నిలిచిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరీ ముఖ్యంగా, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి కాకాణి గోవర్ధన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఫలించిన కొల్లారెడ్డి సోదరుల వ్యూహం

### - అనూహ్యంగా టీడీపీయే ఉప సర్పంచ్





**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఎన్నికల అధికారి ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు పర్యవేక్షణలో స్థానిక సచివాలయంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం ఇనమడుగు గ్రామ పంచాయతీకి సంబంధించి 14 వార్డులు ఉండగా.. అందులో 8 వార్డులు వైసీపీ, 6 వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది. గతంలో ఉపసర్పంచ్‌గా ఉన్న మణికంఠ పదవికి రాజీనామా చేయడంతో ప్రస్తుతం ఉప సర్పంచ్ ఎన్నికకు అనివార్యమైంది. గురువారం జరిగిన ఎన్నికల్లో వైసీపీ మద్దతుగా గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ, ఎన్. శ్రీనివాసులు(5వ వార్డు), బి. వెంకటరత్నం, ఏ.ఉషారాణి, జె. సుమన్, కె. నారా యణ రెడ్డి, టి. శీనయ్యలు హాజరయ్యారు. టీడీపీ మద్దతుగా చేజర్ల మోహన్ (9వార్డు) ఆర్. నరేంద్ర, డి. లావణ్య, ఎస్. కామాక్షి, యు. లక్ష్మీప్రసన్న, పి. స్రవంతిలు హజరయ్యారు. మొత్తం 14 మందికి గానూ రెండు వార్డు సభ్యులు ఈ ఎన్నికలకు హాజరు కాలేదు. పటిష్టమైన బందోబస్తు మధ్య వెంకటాచలం సీఐ సుబ్బారావు, ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఎస్సై ఖాదర్‌బాషాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

- అనూహ్యంగా..వాస్తవంగా వైసీపీ మద్దతు అభ్యర్థిగా నందం శ్రీనివాసులు బరిలో దిగారు. వీరికి సర్పంచ్‌తో కలిసి మొత్తం 7 ఓట్లు వచ్చే అవకాశం ఉంది. టీడీపీ మద్దతు అభ్యర్థిగా చేజర్ల మోహన్ రంగంలోకి దిగారు. వీరికి కేవలం 6 మంది వార్డు సభ్యులు మాత్రమే ఉన్నారు. తీరా ఎన్నికలు జరిగే సమయానికి వైసీపీ అభ్యర్థిగా గెలిచిన 8వ వార్డు అభ్యర్థి అంబటి ఉషారాణి టీడీపీ మద్దతుతో పోటీ చేస్తున్న చేజర్ల మోహన్‌కు చేతులెత్తారు. దీంతో మొత్తం 7 ఓట్లతో మోహన్ గెలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికైన మోహన్‌కు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. గత మూడు రోజులుగా కొల్లారెడ్డి సోదరులు ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌కుమార్‌రెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డితో ప్రత్యేకంగా మంతనాలు జరిపి ఉప సర్పంచ్ పదవిని ఏ విధంగా అయినా అధికార పార్టీ గెలుచుకోవాలనే గట్టి ధీమాతో ఎవరికి తెలియకుండా చాపకింద నీరుగా ప్రయత్నాలు ప్రారంభించి వైసీపీ వార్డు అభ్యర్థి ఉషారాణి తమ పార్టీకి ఓటు వేసేలా దృష్టి సారించి విజయం సాధించారు. దీంతో ఇనమడుగు తెలుగుదేశం పార్టీలో పండుగ వాతావరణం నెలకొంది.

## కోవూరు వైసీపీ యంత్రాంగం మొత్తం మీ వెంటే

### - అధైర్య పడవద్దు : మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గంకు సంబంధించిన వైసీపీ నేతలంతా మీ వెంటనే ఉంటారని, తప్పుడు కేసులకు భయపడవద్దని తామంతా మీ వెంటే ఉంటామని మాజీ మంత్రి ప్రసన్న కుమార్‌రెడ్డి , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం కోవూరు నియోజకవర్గంలోని నాయకులతో కలిసి ప్రసన్నకుమార్‌రెడ్డి.. మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు కాకాణితో భేటీ అయ్యారు. మాజీ మంత్రి కాకాణిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిన నేపథ్యంలో ఆయనకు సంఘీభావం తెలుపుతూ కోవూరు నియోజకవర్గంలోని నాయకులతో కలిపి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయి పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు.

## ప్రభుత్వ ఆదాయ రాబడికి అడ్డుపడుతున్న మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 27 ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో 40 సంవత్సరాల నుండి మూడు వేల కుటుంబాలు నివసిస్తున్న పేద మధ్యతరగతి ప్రజల బ్రతుకుల్లో వెలుగును మంత్రి నారాయణ అడ్డుకుంటున్నారని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న ఆర్పిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్. మాబు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రెవిన్యూ భూ యాక్ట్ జీ ఓ 30 ప్రకారం 2019 కి ముందు నుంచి ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయమని చెబుతుంటే దాన్ని అమలు పరచకుండా అధికారులను చేయినీకుండా అడ్డుపడుతున్నారని మంత్రి నారాయణ పైన ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్లో దాదాపు 3వేల పేద మధ్యతరగతి కుటుంబాలు 40 సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారని అన్నారు. భూ హక్కు జీవో నెంబర్ 30 ప్రకారం హక్కులను కల్పిస్తే 9 అంకణాల ఫ్లాట్ కు సుమారు నాలుగులక్షల వరకు ప్రభుత్వానికి చెల్లించడానికి మూడు వేల కుటుంబాలు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రభుత్వానికి దాదాపు 100 నుంచి 150 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. పేద మధ్యతరగతి బ్రతుకుల్లో వెలుగును అడ్డుకుంటూ ప్రభుత్వా ఆదాయానికి అడ్డుపడుతున్న మంత్రి నారాయణ ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ నగర్లో 3 వేల పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎప్పుడో ఇచ్చిన డీకేటి పట్టాలపైన జిల్లా కలెక్టర్ వారు. ఎన్టీఆర్ నగర్లో నివసిస్తున్న మూడువేల పేద మధ్యతరగతి కుటుంబాలను ప్రభుత్వమే దగ్గరుండి రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకుని , జీవో నెంబర్ 30 నీ అమలు పరచాలని వాళ్ల జీవితాల్లో మీరైనా వెలుగు నింపాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోవూరు సురేష్ ఏ సురేష్ లు ఉపాధ్యక్షులు బత్తల మధుసూదన్ నగర అధ్యక్షులు వల్లూరు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఎంపీపీగా ఏకుల శేషమ్మ ఎంపిక



**విడవలూరు, మార్చి 27 ప్రభాతవార్త:** ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికలలో ఏ కుల శేషమ్మను ఇండిపెండెంట్ అభ్యర్థిగా 9మంది ఎంపీటీసీలు మద్దతు తెలిపి ఎంపీపీగా ఎన్నుకున్నారు. అనంతరం ఎంపీపీ శేషమ్మ తో జెడ్పి సీఈవో విద్యా రాణి, ఎన్నికల అధికారి, పి ఆర్ డీ ఈ ఈ మోహన్ రావు ప్రమాణ స్వీకరణ చేయించి ఎంపీపీగా బాధ్యతలుఅప్పగించారు. ఎన్నికల జరిగే సమయంలో ఎలాంటి అవాంఛక సంఘటన జరగకుండాసీఐ సురేంద్రబాబు కట్టుదట్టంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, తహసిల్దార్ చంద్రశేఖర్, కొడవలూరు, విడవలూరు ఎస్సైలు కోటిరెడ్డి, పి.నరేష్, పంచాయతీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థకు చేరినా.. పాత బిల్డింగ్ పడగొట్టరా..!





**తోటపల్లిగూడూరు, మార్చి27, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో మహాలక్ష్మీపురం సమీపంలో జడ్పీ హైస్కూల్ ఉంది. హైస్కూల్ ప్రాంగణంలో పాత స్కూల్ భవనం శిధిలావస్థలో ఉంది. ఆ స్కూల్ భవనం పడగొట్టకపోతే పిల్లలకు ప్రమాదాలు జరిగేఅవకాశం ఉందని హైస్కూల్ పిల్లలు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 70 సంవత్సరాల క్రితం మహాలక్ష్మీపురం సమీపంలో జడ్పీ హైస్కూల్ నిర్మించడం జరిగింది. ఆ స్కూల్ శిధిలావస్థకు చేరుకోవడంతో అదే ప్రాంగణంలో కొత్త భవనాలు నిర్మించి పిల్లలకు విద్యాబోధన చేస్తున్నారు. అయితే పాడుబడ్డ ఈ భవనం పెచ్చులు ఊడి పడడం గోడలు పగుళ్ళు వస్తుండడంతో పిల్లలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఆ పాత భవనంలో ఇనుము చెక్కలు కిటికీలు కిటికీల తలుపులు ఇవన్నీ వేసి ఉండటంతో విషపు పురుగులు చేరి అక్కడే తిరుగు తున్న విద్యార్థులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్‌కు వచ్చినప్పుడల్లా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పాత బిల్డింగ్ పడగొ ట్టేందుకు టెండర్లు పిలవడం జరిగింది. ఎందుకో అర్థం కాలేదు గాని ఆ టెండర్లు ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇప్పటికే ఆ బిల్డింగ్ 75 శాతం పూర్తిగా శిథిలా వస్తకు చేరుకుంది. ఆ స్కూల్లో చదివే విద్యార్థులు ఖాళీ సమయంలో ఆ పాత బిల్డింగ్ వైపు వెళ్తూ ఉంటున్నారు. ఆ సమయంలో ఆ పాత బిల్డింగ్ వద్ద జరగరానిది ఏదైనా జరిగితే పెద్ద ప్రమాదం సంభవించే పరిస్థితి ఉంది. ఈ విషయం ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుకు కాని ఉపాధ్యాయుడుకి గాని ఎందుకు అర్థం కావడం లేదోమాకు తెలియడం లేదని పిల్లలు, తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కొత్తగా కట్టిన హైస్కూల్ బిల్డింగ్ పాడుపడిపోయిన పాత హైస్కూల్ బిల్డింగ్ రెండు ఒకే చోట ఉండడంతో పిల్లలు ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఉందని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్‌కి వచ్చే పిల్లల తల్లిదండ్రులు పాత బిల్డింగ్‌పై ఇంత ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆ హైస్కూల్ హెడ్ మాస్టర్ సాయి ప్రసాద్‌ను ఆ బిల్డింగ్ ఎందుకు పడగొట్టడం లేదని ప్రభాతవార్త ప్రతినిధి ఆయనను ఫోన్ ద్వారా వివరణ కోరగా.. అందుకు ఆయన స్పందిస్తూ గత రెండు సంవత్సరాల క్రితం ఆర్డర్ వచ్చిందని అయితే దాన్ని ఎస్టిమేషన్ పీఆర్ ఏఈ, సమగ్ర శిక్షణ ఏఈవారిద్దరు కలిసి దీన్నిపడగొ ట్టాలనితెలిపారు. ఈ విషయంపై జడ్పీసీఈఓకు, స్థానిక శాసనసభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పలు మార్లు వివరించి చెప్పామని అది ఇంకా ఎం దుకు పట్టించుకోలేదో తమకు అర్థం కావడంలేదని ప్రధానోపాధ్యాయులు సాయిప్రసాద్ వివరణ ఇచ్చారు.

### ఎమ్మెల్యే, అదానీ పోర్టు సహకారంతో

## ఆదర్శ పంచాయితీగా ముత్తుకూరు

### - రూపురేఖలు మారనున్న ముత్తుకూరు మేజర్ పంచాయితీ
### - పంచాయితీ అభివృద్ధికి ఆదాని పోర్టు ముందుకు రావడం అభినందనీయం : ఎంపిడిఓ నాగమణి




**ముత్తుకూరు, మార్చి 27, ప్రభాతవార్త** మండలంలోని ముత్తుకూరు పంచాయితీని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ బోర్డు చైర్మన్ ఆర్. కృష్ణయ్య సూచనల మేరకు ముత్తుకూరు గ్రామ పంచాయితీని ఇండోర్ సిటీగా ఆదర్శ గ్రామంగా తీసుకుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అదాని కృష్ణపట్నం పోర్టు ముందుకు రావడం చాలా అభినందనీమని ఎంపిడిఓ నాగమణి అన్నారు. గురువారం మండలంలోని అదానీ ఫౌండేషన్‌లో వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నాగమణి మాట్లాడుతూ ముత్తుకూరు గ్రామ పంచాయితీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే, ఆదాని పోర్టు సహకారంతో చొరవ చూపారు. అలాగే ఈ వర్క్ షాపులో ముఖ్యంగా పారిశుద్ధ్యం రెన్యుఅబుల్ ఎనర్జీ (సౌర సంబంధ) విద్యా సంబంధిత కార్యాచరణ పై కూలంకుషంగా చర్చించారు. పంచాయితీలో ఏవేవి అభివృద్ధి చేయాలని ముసాయిదాను తయారు చేసి ఎమ్మెల్యే, కలెక్టర్, ఏపిపిసిబి చైర్మన్, తయారు చేసిన ముసాయిదాను వారి దృష్టికి తీసుకెళ్లి వారి నుంచి ఆదేశాలు వచ్చాక తుది ముసాయిదాని రూపొందించి ఏప్రిల్ నెలలో ప్రారంభిస్తామని పోర్టు సిఈఓ జగదీష్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదాని ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, పోర్టు పిఆర్ఓ జి. వేణుగోపాల్, అదాని కార్పొరేట్ అఫైర్స్ హెడ్ కెఎం రామ్, పంచాయితీ డిడిఓ జగదీష్, రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ మధుసూధన్, ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్, సర్పంచ్ బూదూరు లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చే విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం



**పొదలకూరు, మార్చి 27, ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలో రూ. 97.50 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని గురువారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యుత్ పరికరాల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందన్నారు. ఫలితంగా విద్యుత్ సంస్థ నష్టాల్లో ఉందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించ నున్నట్లు చెప్పారు. ఆక్వా రంగానికి రూ.1.50లకే ఇచ్చేలా కలెక్టర్‌ల సదస్సులో సీ ఎం చంద్రబాబు ప్రకటిం చారని తెలిపారు. కూటమి ప్రభు త్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీని ఉపయోగించుకొని ప్రజలందరూ సొంతంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో కాలిపోయిన, దొంగలు ఎత్తుకెళ్లిన ట్రాన్స్ఫార్మర్లను మార్చే పరిస్థితి లేదన్నారు పొదలకూరు మండలంలో 67 ట్రాన్స్ఫార్మర్లు దొంగలు ఎత్తుకెళ్ళారని, 40 ట్రాన్స్ఫార్మర్లు కాలి పోయాయని వాటన్నింటిని మార్పించామని వివరించారు. రైతులకు మైక్రో న్యూట్రియన్స్ ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. మండలంలోని మహ మ్మదాపురం విరువూరు పంచాయతీలకు మంజూరైన చెత్త తరలించే ట్రాక్టర్లను ఆయా గ్రామాలకు అందిం చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఈ ఈ సోమశేఖర్ రెడ్డి, పొదలకూరు డిఈ సుబ్రహ్మణ్యం, మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు,నాయకులు కోదూరు పెంచలభాస్కర్‌రెడ్డి, బొద్దులూరు మల్లికార్జున నాయుడు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, దేగ రవి రాఘవేంద్ర, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి, అడపాల దయాకర్ రెడ్డి, వెంపులూరు రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో

### డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ఎన్టీఆర్‌ల విగ్రహ ప్రతిష్ఠ శంకుస్థాపన కార్యక్రమం



**దగదర్తి, మార్చి27, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దగదర్తి గ్రామ వెలిపోడు సెంటర్ వద్ద ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్రాంగ ణంలో మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, స్వర్గీయ నందమూరి తారక రామారావుల విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు దగదర్తి మం డల సాగునీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, దగదర్తి మండల టీడీపీ యువనేత మాలేపాటి భాను, కంచర్ల రాదయ్య, నందమూరి అభిమానులు అంబేద్కర్ అభిమానుల సమక్షంలో టెంకా యలు కొట్టి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా వీరితో పాటు పార్టీ శ్రేణులు వడ్డే వెంకటేశ్వర్లు, కంచర్ల ముప్పాల వెంకటేశ్వర్లు పేపాల సూరిబాబు, పాపనాయుడు, వట్టిగుంట గోపాల్ తిరుపతి, పేపాల కృష్ణ, రమేష్, మనోహర్పెంచలయ్య, బాల రమణయ్య, అంకబాబు, మని రమేష్, నరేష్, దగర్తి, మండల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కండలేరుడ్యాంను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్



**రాపూరు, మార్చి27ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయాన్ని తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్ యం.ఎల్.ఎన్ వర ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఇందులో బాగంగా ఆయన కండలేరు డ్యాంతో పాటు, స్పిల్ వేను, హెడ్ రెగ్యులేటర్‌ను, ఫికప్ ఎరును, లో లేవల్ స్లూయిస్, హైలెవల్ స్లూయిస్‌ను పరిశీలించారు. డ్యాం మట్టి కట్టను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి కండలేరుకు సంబందించిన పెండింగ్ పనులు,కట్టకు మరమత్తులకు సంబందించిన అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో కండలేరు ఎస్ఇ ఎన్.రాధాకృష్ణా రెడ్డి ,ఇఇ లు పి.విజయ కుమార్ రెడ్డి, యం.అనీల్ కుమార్ రెడ్డి, కె.ధనుంజయలు, జి రాధాకృష్ణ మూర్తి, డిఇఇ యం.విజయ రామి రెడ్డి, ఎఇఇలు అనీల్ కుమార్, అనీల్ బాబు, ఎఇ తిరుమలయ్య తదితరులున్నారు.

## గుడిపల్లి కాలువలో ఆయిల్ బాల్స్ వేసిన

### - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ,వైస్ చైర్‌పర్సన్లు,కౌన్సిలర్లు



**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో దోమల బెడద పరిష్కారానికి ప్రజలు సహకారం అవసరమని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ తెలిపారు. 6 వవార్డు పరిధిలో డ్రైనేజి కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు మస్కిటో కిల్లర్ లిక్విడ్ స్ప్రే చేయిం చారు..దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పాలిథిన్ కవర్లు, తాడి పడేసిన వాటర్ బాటిల్స్, కొబ్బరి బొండాలు లాంటి వ్యర్థాలు డ్రైనేజి కాలువలో వేస్తున్న కారణంగా మురుగునీటి ప్రవాహనికి ఆడ్డుపడ్డ దోమల వ్యాప్తి కారణం అవుతున్నాయని అన్నారు. స్థానికులు స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీల కార్యకర్తలు క్లీన్ బుచ్చి దిశగా ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిలువ ఉన్న చోట దోమల వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కమీషనర్ బాలకృష్ణా , వైఎస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్‌ఖాన్, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, కత్తి నాగరాజు, షేక్ రహమత్‌భాషా, పుట్టా లక్ష్మీకాంతమ్మ, రాచూరు సత్యనారాయణ, మహబూభాషా ,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ , మహబూభాషా ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్‌లు, మోజాన్‌లకు రంజాన్ తోఫా

## అందించిన చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైసీపీ నగర నియోజకవర్గ మైనారిటీ నాయకులతో కలిసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇమామ్‌లు, మోజాన్‌లకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా పలువురుముస్లిం నేతలు, కార్యకర్తలకు, ప్రజలకు చంద్రశేఖర్ రెడ్డి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంఎంతో పవిత్రమైనదన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో అల్లాను ప్రార్థించడం జరుగుతుందన్నారు. సందర్భంగా ముస్లింలు ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నెల్లూరు నగర నియోజకవర్గ మసీదుల్లో అల్లా గురించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఇమామ్ లు, మోజాన్‌లకు రంజాన్ తోఫాలో భాగంగా వస్త్రాలు, పౌష్టికాహారం అందజేస్తున్నామని తెలిపారు. రంజాన్ తోఫాను ప్రతి మసీదుకు స్వయంగా వెళ్లి అందజేయడం జరుగుతుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతి ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

## శ్రీ సాయిదర్బార్‌లో ఉగాది, శ్రీరామనవమి వేడుకలు



**నెల్లూరు,మార్చి 27 ప్రభాతవార్తవిద్య** నగరంలోని స్థానిక బాలాజీనగర్ పద్మావతినగర్‌లో ఉన్న శ్రీ సాయిద ర్బార్ (అద్దాల ందిరం) లో 29నుంచి ఏప్రిల్ 7వ తేదీ వరకు పది రోజుల పాటు ఉగాది, శ్రీరామ నవమి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నామని దేవస్థానం ట్రస్టీ చైర్మన్ మధుసాయి తెలిపారు. గురువారం ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ పది రోజులపాటు జరిగేఉగాది, శ్రీరామనవమి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందు లో భాగంగా 29 వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 5వ తేదీ శనివారం ఉదయం 6 గంటల వరకు ఏడు రోజుల పాటు విరామం లేకుండా ఓంసాయి. .శ్రీసాయి.. జైజై సాయి అను అఖండ శ్రీ సాయినామ సంకీర్తన సప్తాహ మహాయజ్ఞం జరుగుతుందన్నారు. ఈ యజ్ఞంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే 29వ తేదీ మహా యజ్ఞం ప్రారంభ సూచనగా అఖండ జ్యోతి ప్రజ్వళన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సాయినాధునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. 13వతేదీ ఆదివారం మందిర ప్రాంగ ణంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వ హించను న్నామన్నారు. ఉగాది, శ్రీరామనవమి ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి దర్బార్ గౌరవ సలహాదారులు పాబోలు రామసుబ్బయ్య, బాబీసాయి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయం అందించడమే అల్లా మార్గం



**నెల్లూరు,మార్చి27, ప్రభాతవార్త –వైద్యం** తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ, ప్రేమను పంచడమే అల్లామార్గమని రాష్ట్రపుర పాలక పట్టణాభివృద్ది శాఖ మంత్రి పొంగూరు నారాయణసతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. గురువారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న మంత్రి కార్యాలయంలో రంజాన్ సంద ర్భంగా ముస్లిం మహిళలకు రమాదేవి రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఇంద్రియాలను అదుపులో ఉంచుకుంటూ తోటి వారికి చేతనైన సహాయ సహకారాలు అందించాలన్నారు. రంజాన్ గొప్పతనాన్ని విశిష్టతను వివరించారు. ముస్లింలు తమ తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా కళ్ళను అదుపులో ఉంచుకుంటూ చెడు చూడకూడదని, చెవులు చెడు వినకూడదని, నోరు చెడు మాట్లాడకూడదన్న మంచి సిద్ధాంతాలతో నెల రోజుల పాటు కఠోర ఉపవాసాలు చేస్తారన్నారు. గతంలో యాభై నాలుగో డివిజన్లో పర్యటించిన సందర్భంగా రంజాన్ పర్వదినం గురించి తెలుసుకున్నానని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె ముస్లిం మహిళలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, కపిర రేవతి, విజయ, శ్రీలక్ష్మీ జానకి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొన్నారు.